# విలువలు



"ఏమమ్మా, తొందరగా కానియ్యి. అల్లుడు గుమ్మంలో ఎదురు చూస్తున్నాడు" అన్నారు ఓపిక నశించిన కామాక్షమ్మగారు కూతురు వసుంధరతో.

"ఉండమ్మా! అయిపోయింది" అంటూ తన ముస్తాబుకి చివరి మెరుగులలాగ చిన్నగా ముంగురులని లేపుకుంటూ వీధిలోకి వచ్చింది వసుంధర. కారు ఎప్పుడు కదులుదామా అన్నంత ఆత్రంగా ఉంది కాబోలు, వసుంధర తనలోపలికి ప్రవేశించగానే, వేగాన్ని పుంజుకొంది.

"రాణీగారి ముస్తాబుకే ఇంతసేపు పడితే రేపు అక్కడ ఎట్లాగో!" అన్నాడు మాధవరావు నవ్వుతాలకు.

"మరేం ఫర్వాలేదు. మీరేం భయపడకండి. తెల్లవారకుండానే లేచి మొదలుపెడతాను ముస్తాబు" అని జవాబు చెప్పింది గడుసుదయిన వసుంధర.

ఇక్కడ వసుంధర మాధవరావులను గురించి కొంత చెప్పాలి. హైద్రాబాద్ వెళ్ళి దోమల్‌గుడాలో ఇంజనీరు శంకరరావుగారి ఇల్లు అని అడిగితే ఎవరయినా చెబుతారు. వారికి ఉన్న ఇద్దరు కుమార్తెలలోనూ వసుంధర చిన్నది. చిన్నది ఆకర్షణఉన్న ముఖం కలది

అంటూ, "ఈవిడగారు నా పెంపుడుకూతురులాంటిది. సారించింది. గర్వంతో మెరుస్తున్నాయి ఆ పిల్లకళ్ళు. ఈవిడ రాకపోతే ఒక్క రోజు తోచదు" అన్నారు 'ఆఁ. నీ గర్వం ఎంతలే! ఇంకో ఏడాదిపోతే నీవూ నాతో మాస్టారు నవ్వుతూ. వసుంధర హృదయం ఆ మాటలకు సమానమే!' అనుకొంది మనస్సులో. "ఈవిడ లేకపోతే కలుక్కుమన్నా, మెల్లిగా ఆ పిల్లవైపు దృష్టి ఈయన భోజనంకూడా ముట్టరు" అంది ఇంటావిడ.




కాని వసుంధర ఇవేం వినిపించుకొనే ధోరణిలో లేదు. కాలం మారినకొద్దీ మనుష్యులు ఎంతగా మారిపోతారో బోధపడసాగిం దామెకు. 'ఎంత చనువుగా ఉండేవారో— అట్లాంటిది ఎట్లా నిర్లిప్తంగా దూరమయ్యారో!' అనుకొం దామెలో ఆమె.

మనం ఒకొక్కరికి ఎంతో విలువ ఇస్తాం కానీ ఎదటివారూ మనకి తగినపాటి విలువ ఇచ్చినప్పుడే ఆ విలువ గొప్పతనం. 'ఇప్పుడు మాస్టారు ఈమెకు ఇంతగా చనువు ఇస్తున్నారు. కొన్నాళ్ళుపోతే ఈమెకీ తనకిచ్చినంత ప్రాధాన్యమే ఉంటుంది' అనుకొన్నాక భవిష్యత్తులో ఆ అమ్మాయిస్థితిని తలుచుకొని జాలిపడింది వసుంధర.

ఇంతకీ ఈ మార్పుకు కారణం? . . . అప్పుడు తనయితే వయస్సులో చిన్నది. తనకి చిన్నవే పెద్ద అనుభవాల్లాగా అనిపిస్తాయి. తనకి బాగా గుర్తు. ఒకసారి క్లాసు అంతటికీ ఫస్టు వచ్చినప్పుడు అబ్బ — 'నా జీవితంలో మరిచిపోలేని రోజు' అనుకొంది. కానీ అట్లాంటి రోజులు జీవితంలో చాలానే వచ్చాయి.

కానీ మాస్టారుగారికి ఎన్నో అనుభవాలున్నాయి. వాటిల్లో ఇది చిన్నది. పెద్ద కొండల్లో చిన్న రాయి వంటిది. ఆయన దృష్టిలో ఇది చిన్న క్రిమివంటిది. దీనిని గుర్తు ఉంచుకోగలిగే తీరిక ఆయనకెక్కడిది? 'అయినా తనకి మాస్టారుగారిలాంటివారు ఒక్కరే కానీ మాస్టారువంటివారికి తనలాంటివారు అనేకులు' అని సమాధానపరుచుకోజూస్తూ, అయినా సంతృప్తి పడలేక, చిట్టచివరికి ఇంక అక్కడ ఉండలేననిపించి "ఇంక వెళ్ళివస్తామండీ" అంటూ పైకి లేచింది వసుంధర. భోజనంచేసి వెళ్ళమనగానే "ఆఁ ఇంకా స్నేహితులు మాకోసం ఎదురుచూస్తూ ఉంటారు" అంటూ ఆమెకి తెలియకుండానే చిన్న అబద్ధం ఆమె నోటివెంట వచ్చేసింది. ఆమె కాలు నిలవడంలేదు. ఏ నిమిషాన బయటపడదామా అని ఎదురుచూస్తూం దది. "వద్దండి" అంటూనే ఆవిడ ఇచ్చిన రవికెలగుడ్డ చేతపట్టుకొని, మెట్లవైపు తిరిగింది. గేటు దాటుతున్న ఆమెకు మాస్టారు కూతురులాంటి అమ్మాయిని పరిహసిస్తూ "నీవూ చక్కని మొగుణ్ణి సంపాదించి ఇట్లా వసుంధరలాగా రావాలి" అన్నారు. 'నాలా వచ్చినా ఈ అనుభవం మాత్రం నీకు వద్దమ్మా!' అనుకొంది తనలో తను. 'మాస్టారికి ఈ మాట అనడం ఎన్నోసారో' అనుకొంది కసిగా వసుంధర. ఆమె బాధ గ్రహించిన మాధవరావు "ఛా. . . బాధపడకు వసూ . . . నీకు అనుభవం లేదు. అందుకే ..." అంటున్న అతని మాటలు మీద "అనవసరంగా మనసు పాడు చేసుకొందుకు గుంటూరు వచ్చాను. ఎవరి కెంత విలువ ఇవ్వాలో తెలుసుకోలేక పోయాను. అసలు గుంటూరు రాకపోయినా బాగుండేది" అంది ఏడుపు మిళితమయిన స్వరంతో. "పోనీలెద్దూ, ఇంకెక్కడికి వెళదాము చెప్పు" అన్నాడు మాధవరావు ఆమెలో హుషారు తెప్పించజూస్తూ. "నేను చెప్పిన గుంటూరుప్రయాణం ఇంత అందంగా గడిచింది. నేనేం చెప్పదలుచుకోలేదండి. మీ ఇష్టం ఎక్కడికి తీసుకువెళ్ళినా సరే" అంటూ ఆశాబంధాలన్నీ కూలిపోగా నీరసించి, నిలబడడానికి ఓపిక లేనట్లుగా రోడ్డన్న సంగతయినా గమనించే ఓపిక లేక మెల్లిగా మాధవరావు భుజంమీదికి ఒరిగిపోయిందామె. ★